క్లుప్తంగా

ఏసీపీని కలిసిన బీసీ సంఘం నాయకులు



ఏసీపీని శాలువాతో సత్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

జమ్మికుంట: హుజూరాబాద్ డివిజన్ ఏసీపీగా శ్రీనివాస్‌జీ జటిలల బాధ్యతలు చేపట్టగా.. జమ్మికుంట పట్టణానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బంగుటూరి రాజకు మార్, మండల అధ్యక్షుడు ఏబూని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్‌కుమార్, నాయకులు బాబూరావు, పోతుగంటి సదానం దం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు.

రిటైర్డ్ డీజీపీ జన్మదిన వేడుకలు



పండ్లు పంపిణీ చేస్తున్న చర్మకారుల సంఘం నాయకులు

జమ్మికుంట: పట్టణంలో చర్మకారుల సంఘం అధ్యక్షుడు రామంచ రాజారావు, ప్రధాన కార్య దర్శి మహేశ్ ఆధ్వర్యంలో మలుపు సంస్థ వ్యవ స్థాపకుడు, రిటైర్డ్ డీజీపీ తేటి కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. చర్మకారుల ఉపాధి కోసం మలుపు సంస్థను నెలకొల్పి ఉపాధి కల్పనకు కృషి చేశారని కొనియాడారు. చిట్యాల మొగిలి, మడిపల్లి రమేశ్, స్వామి, మారపల్లి పోశెట్టి, శనిగరపు సంపత్, జన్నె కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజం విద్యార్థుల క్షేత్ర పర్యటన



మత్స్యగిరీంద్రస్వామి దేవాలయం వద్ద జర్నలిజం విద్యార్థులు

హుజూరాబాద్‌రూరల్: సింగాపూర్ గ్రామం లోని కిట్స్ డిగ్రీ కళాశాల జర్నలిజం విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎస్ హనుమకుమార్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని మత్స్యగిరీం ద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు. మత్స్యగిరీంద్రస్వామి దేవాలయ విశిష్టత, పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కావాల్సిన సదుపాయాలపై చర్చించారు. జర్నలిజం అధ్యాపకుడు పిట్టల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మానకొండూర్: గట్టుదుద్దెనపల్లి గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ ఆకుల నర్సింగ రావు, మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య ప్రారంభించారు. గ్రామంలోని పెంచాల వెల్లె నుంచి ఈ పనులు చేపట్టనున్నారు. మం జూరు చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు కనకం కుమార్, పొండ్రాల కనకరా జేశం, నీరటి మొగిలి, కనకం రాజయ్య, పెం చాల రంగయ్య, బాకారపు స్వామి, పెంచాల సతీష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న సీడీపీవో కస్తూరి

రామడుగు: ప్రతి మహిళ రాజ్యాంగపరంగా కల్పించిన చట్టాలపై అవగాహన పెంచుకో వాలని గంగాధర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కస్తూరి తెలిపారు. వెదిర గ్రామ పరిధిలోని వెం కటాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మహిళలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు చట్టా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గృహహింస నిరోధక చట్టం, బాల్యవివాహాల అనర్థాలు, సుకన్య సమృద్ధి యోజనపై వివరిం చారు. సూపర్‌వైజర్ సుధారాణి, ఎంపీటీసీ అనిల్, ఏపీఎం ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్ విజయ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాదరావు జయంతి



హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ రాధిక తదితరులు



చొప్పదండి: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కౌన్సిలర్లు

హుజూరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవర ణలో ఘనంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ గందె రాధిక, పలువురు కౌన్సిలర్లు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. కమిషనర్ సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ రామోహన్‌రావు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ ప్రభాకర్, ఇన్‌చార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి అశ్వినిగాం, డీ, ఐన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

చొప్పదండి: శ్రీపాదరావు జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మేనేజర్ ప్రశాంత్‌కుమార్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని మున్సిపల్ కార్యా లయంలో చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఆయాజ్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సైదాపూర్: శ్రీపాదరావు జయంతిని మండల పరి షత్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ టీసీ ఇందిరసుదర్, ఎంపీడీవో భూక్యా యాదగిరి, సూపరింటిండెంట్ ప్రేమ్‌సాగర్, సిబ్బంది ఉన్నారు.



జమ్మికుంట: పూలమాల వేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

• వైభవంగా ఆంజనేయస్వామి హోమం



చొప్పదండి: పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శనివారం రాత్రి సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యం లో హనుమాన్ ఉపాసకులు భోగ శ్రీనివాస్ సమక్షంలో ఆంజనేయస్వామి హోమం నిర్వహించారు. మహిళా భక్తులు 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 41 వారాలుగా జ్ఞాన సరస్వతి ఆలయంలో 108సార్లు హనుమాన్ చాలీసా పూర్తి చేసినందుకు గాను శనివారం హోమ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహ న్‌స్వామి, భాష్యం నవ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌ను కలిసిన సమ్మిరెడ్డి

జమ్మికుంట: హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మాజీ మంత్రి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పలు వురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



చిన్నారెడ్డిని శాలువాతో సత్కరించిన సమ్మిరెడ్డి

అక్రమ లేఅవుట్లపై చర్యలు తప్పవు



హద్దు రాళ్లను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో అనుమతి లేని అక్రమ లేఅవుట్లపై చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ హెచ్చరించారు. శనివారం మున్సిపల్ పరిధి ధర్మారం, రామన్నపల్లి, అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా సర్వే నంబర్ 785లో అనుమతి లేని లేఅవుట్ చదును చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారనే సమాచారంతో లేఅ వుట్ లేని ప్లాట్ల హద్దు రాళ్లు జేసీబీతో తొలగించారు. ప్లాట్లు విక్రయించేవారు మున్సిపల్ అనుమతులు తీసుకోవాలన్నారు. లేఅవుట్ లేని ప్లాట్లు కొనుగోలు చేసి అమ్మకం జరిపినా చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్‌లో మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులివ్వమని, తాగునీటి, డ్రైనేజీ కాలువలు, బ్యాంక్‌లతోపాటు పలు విషయాల్లో సమస్యలు తలె త్తుతాయని, కొనుగోలుదారులు పూర్తిస్థాయిలో లేఅవుట్ పర్మిషన్ ఉంటేనే కొనుగోలు చేయా లన్నారు. అనుమతి లేని ప్లాట్లు, వెంచర్లుంటే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చేస్తామని హెచ్చరిం చారు. టీపీవో శ్రీధర్, టీపీఎస్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత విద్యుత్

తిమ్మాపూర్: అర్హులందరికీ తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని మానకొం డూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అల్గునూర్‌లో శనివారం విద్యుత్ అధికా రులతో కలిసి జీరో విద్యుత్ బిల్లు అందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. త్వరలో రేషన్ కార్డులు కూడా జారీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచామని, ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పిం చామన్నారు. కొత్తగా రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. వచ్చే వానాకాలం నుంచి రైతులకు పెట్టు బడి సాయం పెంచి ఇస్తామన్నారు.

గృహజ్యోతితో ఆనందం

గన్నేరువరం: గృహజ్యోతి పథకం అమలుతో విని యోదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గన్నేరువరం, మాదాపూర్ గ్రామాల్లో గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లుకు జీరో బిల్లు అమ లుకు శనివారం శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తోందన్నారు. విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్ థామస్, లైన్ ఇన్‌స్పె క్టర్ అంజయ్య, లైన్‌మెన్ వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి మల్లారెడ్డి, మాజీ సర్పం చ్ రామచందర్‌రావు, నాయకులు సత్తయ్య, అనం తరెడ్డి, మల్లారెడ్డి, బిల్ కలెక్టర్ కిరణ్, హెల్పర్లు రవి కాంత్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలం ఏతం సంపత్‌రెడ్డి తాడికల్, ఆముదాలపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని లబ్ధిదారు లకు జీరో కరెంట్ బిల్లుల కాపీని అందజేశారు. ఏఈ మాట్లాడుతూ.. మార్చి నుంచి 200 యూనిట్ల వరకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గతం లో ఉన్న బకాయిలను మాత్రం తప్పకుండా చెల్లిం చాలని అన్నారు.



మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ



గన్నేరువరంలో అరుణకు జీరో కరెంట్ బిల్లు ఇస్తున్న సబ్ ఇంజినీర్ థామస్

బేతిగల్‌లో వరుస దొంగతనాలు

- ఇంటి తాళం పగలగొట్టి 55 తులాల వెండి చోరీ

వీణవంక: బేతిగల్ గ్రామంలో వరుస దొం గతనాలు జరుగుతున్నాయి. 15 రోజుల వ్యవధిలో రెండు చోరీలు జరిగాయి. గ్రామానికి చెందిన తాటికొండ రమణారెడ్డి–రమ దంపతులు ఫిబ్రవరి 27న ఇంటికి తాళం వేసి హైదరాబా ద్‌లోని కూతురి వద్దకు వెళ్లారు. తిరిగి శనివారం ఇంటికి చేరుకోగా.. ఇంటి తలుపులకు వేసిన తాళం పగలగొట్టి ఉంది. బీరువాలో ఉన్న రూ.16,500 విలువ గల 55 తులాల వెండి దొం గలెత్తుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై వంశీకృష్ణ, క్లూస్‌టీం సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిం చారు. 15 రోజుల క్రితం ఇదే గ్రామంలో శ్రీరాం చొక్కయ్య ఇంట్లో దొంగలు పడి బంగారు ఆభర ణాలు ఎత్తుకెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండగా.. దొంగలు తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఏడు నెలల క్రితం కూడా వరుసగా నాలుగు దొం గతనాలు జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటివరకు చోరీలకు పాల్పడినవారిని పోలీ సులు గుర్తించలేకపోయారనే విమర్శలున్నాయి. ఎస్సై వంశీకృష్ణ ఇటీవల విధుల్లో చేరినప్పటి నుం చి దొంగతనాలపై దృష్టి సారించారు. ఫింగర్ ప్రింట్స్‌ను పోల్చి చూస్తున్నారు. గ్రామానికి చెందిన వారే పాల్పడుతున్నట్లు అనుమానిస్తున్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

హుజూరాబాద్‌రూరల్: జూపాక గ్రామానికి ప్రజా హిత యాత్ర ద్వారా శనివారం రాత్రి కరీంనగర్ ఎం పీ బండి సంజయ్ చేరుకున్నారు. పంజాల రచిత అనే వైద్య విద్యార్థిని జార్జియాలో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన.. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులనడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృ ష్ణారెడ్డి, నాయకులున్నారు.



జూపాకలో మృతురాలి కుటుంబ సభ్యులతో ఎంపీ బండి సంజయ్‌కుమార్

పంటల పరిశీలన

హుజూరాబాద్‌రూరల్: చెల్పూరుపల్లి, రాంపూర్, సిర్సపల్లి గ్రామాల్లో శనివారం జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ డి.శ్రీలత, డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ బలరాం, డాక్టర్ సాయినాథ్ పర్యటించారు. వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వరిలో ప్రధానంగా మొగి పురుగు ఆశించి నష్టపరుస్తోందని శాస్త్రవేత్త లకు రైతులు వివరించారు. మొగి పురుగు నివారణ చర్యలు వివరించారు. పిలక దశలో మొగి పురుగు ఆశిస్తే పిలకలు ఎండి చనిపోతాయని, పిలక దశలో కార్బన్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400గ్రా., 160–200లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయా లన్నారు. వరి పంటకు ఆక్కడక్కడ అగ్గి తెగులు ఆశి స్తోందని, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ ఎకరానికి 120గ్రా. పిచికారి చేయాలని అన్నారు. ఏడీఏ సునీత, ఏవో సునీల్‌కుమార్, ఏఈవోలు నరేష్, అమృత్, ఆయా గ్రామాల రైతులు పాల్గొ న్నారు.



సిర్సపల్లిలో పంట పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

సైదాపూర్: 2010కి ముందు నియామకమైన సెకం డరీ గ్రేడ్ ఉపాధ్యాయులందరికీ టెట్ అర్హత పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్జీటీయూ జిల్లా అధ్యక్షుడు ఊకంటి విజేందర్‌రెడ్డి ప్రభు త్వాన్ని కోరారు. శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో సోమారం ప్రాథమిక పాఠశాల సందర్శించి సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. విలేకరులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలన్నారు. నూతన విద్యాహక్కు చట్టం ప్రకారంగా అర్హతలు ఒకలో తరగతి నిబంధన అమలు చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరారు. 317 జీవోపై వచ్చిన అప్పీళ్ల పరిష్కారానికి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. కొత్త ప్రభుత్వం ప్రతి నెల 1, 2 తేదీల్లో జీతాలు జమ చేయడం హర్షణీ యమని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు అంజనే యులు, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి తదితరు లున్నారు.

నేడు 'మా ఊరి మహాలక్ష్మి' ప్రారంభం

తిమ్మాపూర్: రేణికుంట గ్రామంలో ఆదివారం మా ఊరి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించనున్నారు. వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ఆధ్వర్యంలో ఈ పథ కాన్ని ప్రారంభిస్తారు. గ్రామంలో పుట్టిన ప్రతీ ఆడ పిల్ల పేరిట ఈ పథకం ద్వారా రూ.5,016 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నారు. ఆడపిల్లను భారంగా భావించొద్దని, మహాలక్ష్మిగా స్వాగతించాలనే ఉద్దే శంతో ఈ పథకం ప్రారంభించాలని నిర్ణయించి నట్లు వీరారెడ్డి తెలిపారు. తన సొంత డబ్బులతో ఈ పథకం అమలు చేస్తానని వెల్లడించారు. వీరారెడ్డి నిర్ణయాన్ని గ్రామస్తులు స్వాగతిస్తున్నారు.

సన్మాన కార్యక్రమానికి తరలిరావాలి



జమ్మికుంట: తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సన్మాన కార్యక్రమం కరపత్రాలను గౌడ సంఘం నేతలు జగన్‌గౌడ్, పంజాల రాజన్నగౌడ్, తాళ్లపెల్లి సం పత్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో ఆవిష్కరించారు. ఈనెల 10న జిల్లాకేం ద్రంలో మంత్రికి సన్మాన కార్యక్రమం ఉంటుంద ని, గౌడ సోదరులు, గౌడ బంధువులు అధిక సం ఖ్యలో తరలిరావాలని కోరారు. స్థానిక కౌన్సిలర్లు పొంగోని వీరన్న, శ్రీపతి నరేష్, దేశిని రాధాన దానందం, గౌడ సంఘం గ్రామ నాయకులు బుచ్చ న్నగౌడ్, పంజాల వెంకన్నగౌడ్, నర్సయ్యగౌడ్, దాసరి రాంమూర్తిగౌడ్, గట్టు శ్రీనివాస్, పూదరి శ్రీనివాస్, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి

శంకరపట్నం: ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పిం చాలని డీఆర్డీవో సంధ్యారాణి సూచించారు. మం డల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లకు ఉపాధిహామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. నర్సరీలో మొక్కలు పెంచాలని, నాటిన మొక్కలు ఎండిపోతే వాటి స్థలంలో నూతన మొక్కలు నాటాలన్నారు. ఎండీపీవో శ్రీవాణి, ఏపీవో శారద పాల్గొన్నారు.

వినోద్‌కుమార్ కృషితోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం

చొప్పదండి: జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు మంజూరైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఎనిమి దేళ్ల కృషి ఫలితమని, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షుడు హోదాలో గతంలో బోయినపల్లి వినోద్‌కు మార్ పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల డంతోనే సాధ్యమైందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎలివేటెడ్ కారిడార్ గురించి పలుమార్లు కేంద్రానికి లేఖలు పంపడంతో పాటు కలిసి మాట్లాడటంతో రక్షణ శాఖ భూము లివ్వడానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు గతంలోనే కేం ద్ర మంత్రి ప్రకటించారని, ఎనిమిదేళ్ల కృషిని పది లేని 80కోజుల గొప్పతనం చెప్పుకోవడం సిగ్గుచే టని అన్నారు.

ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న వినోద్‌కుమార్, రసమయి, జీవీ

మానకొండూర్: తెలంగాణ ఉద్యమాన్ని ఉద్ధృతం చేయడంలో కళాకారుల పాత్ర కీలకమని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మానకొండూర్‌లోని మీనాక్షి కన్వెన్షన్ హాల్‌లో కళాకా రులతో ఆత్మీయ సమ్మేళనం జరిగగా.. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి పాల్గొ న్నారు. సమాజంపై కళాకారుల పాత్ర ఎక్కువగా ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కళా కారులు ప్రజాగొంతుక అయ్యారని అన్నారు. తెలం గాణ రాష్ట్రం వచ్చాక సాంస్కృతిక సారధి ద్వారా 500మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించామ న్నారు. జక్కుల నాగరాజుయాదవ్, సాయికృష్ణ, ఓంకార్, ఎల శేఖర్‌బాబు, శాతరాజు యాదగిరి, శంకర్ పాల్గొన్నారు.

బీజేపీ సంబరాలు

గన్నేరువరం: బండి సంజయ్‌కుమార్‌కు కరీంనగర్ నుంచి ఎంపీ టికెట్ ఖరారు కావడంతో బీజేపీ మం డల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో శని వారం రాత్రి గన్నేరువరంలో టపాసులు పేల్చి సం బరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి పెట్టారు. మాని గంటి సత్తయ్య, సుమిత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, లక్ష్మణ్, దేవరాజ్, కోటేశ్వర్‌రెడ్డి, మహేందర్, వెంకటేశ్వర్, గోవర్ధన్‌రెడ్డి, స్వామి రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.



గన్నేరువరంలో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

సంక్షిప్త వార్తలు

నేడు బండి ప్రజాహిత యాత్ర

వీణవంక: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కొనసాగను న్నట్లు మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి తెలి పారు. బేతిగల్, రెడ్డిపల్లి, శ్రీరాములపేట, కోర్కల్‌లో చేనేత సంఘం, చల్లూరు, ఎల్బాక, గం గారం గ్రామాల మీదుగా యాత్ర జరుగనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పల్స్ పోలియో విజయవంతం చేయండి

రామడుగు: ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని మండల వైద్యా ధికారి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులను కేంద్రానికి తీసుకొచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు నిర్వహిస్తామన్నారు.

ఆర్థిక సాయం

తిమ్మాపూర్: మండల కేంద్రానికి చెందిన కస కొమ్ము ఐలేశ్ ఇటీవల అనా రోగ్యంతో మృతిచెం దింది. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: జమ్మికుంట పట్టణం, మండలంలో తున్న సందర్భంగా ముందస్తుగా పట్టణానికి చెం దిన 13 మంది కాంగ్రెస్ నాయకులను టౌన్ సీఐ వరలింగం రవి ఆధ్వర్యంలో శనివారం అదుపులోకి తీసుకున్నారు.

ఇంటి పన్ను బకాయిలపై వడ్డీ రాయితీ

చొప్పదండి: పట్టణ పరిధిలోని గృహ యజమాను లకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2022–23 ఆర్థిక సంవత్సరం వరకు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిలపై ఉన్న వడ్డీలో 90 శాతం రాయితీ అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. ఇప్పటివరకు ఇంటి పన్నులు కట్టనివారికి వేసిన వడ్డీలో పది శాతం చెల్లింపుతో బకాయిలు చెల్లించే అవకాశం కల్పించినట్లు వివరించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు.